# డ్రగ్స్ రహిత జిల్లాగా పల్నాడు : కలెక్టరు,ఎస్పీ

**నరసరావుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు అధికారులు, ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ



కె.శ్రీనివాసరావులు కోరారు. శుక్రవారం మత్తు పదార్ధాల నియంత్రణపై పోలీస్, విద్యాశాఖ, ఎక్సైజ్‌శాఖ, పంచాయితీరాజ్, సమాచార, పౌరసంబంధాలు, మహిళా శిశు సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, రైల్వే అధికారులతో వారు సమీక్ష నిర్వహించారు. మెడికల్ షాపులు, మద్యం దుకాణాలలో తప్పనిసరిగా సి.సి.కెమేరాలను ఏర్పాటు చేయాలన్నారు. విద్యాలయాలకు దూరంగా మద్యం దుకాణాలు ఉండాలన్నారు. ప్రత్యేక కౌన్సిలింగ్ విధానాలు, పునరావాస కేంద్రాలు, డి ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యాలయాల వద్ద పోలీసులు ప్రత్యేక నిఘా పెడతారన్నారు. అన్నిశాఖలు సమన్వయంతో స్వచ్ఛంధ సంస్థల సహకారంతో డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావులు తెలియజేశారు.

# రొంపిచర్లలో రీ సర్వే పనులను పరిశీలించిన జేసి

**రొంపిచర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** మండలంలోని గోగులపాడు, విప్పర్లపల్లి, అగ్రహారం గ్రామాలలో జరుగుతున్న రీ సర్వే పనులను శుక్రవారం జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరే అధికారులతో కలిసి పరిశీలించారు. మండల సర్వేయర్లను, అధికారులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. సర్వేకు సంబంధించి క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఇబ్బందులను అడిగి తెలుసు కున్నారు. ఫీల్డ్ లెవల్‌లో బ్లూ ప్రింట్ ప్రకారం అందరూ నడుచుకోవాలన్నారు. ఆయా గ్రామాల విఆర్‌ఓలకు పలు



సూచనలు చేశారు. గ్రామాలలో ఉన్న ఇనామ్ భూములు ఎంత మేరకు ఉన్నాయి, వాటిలో ఎంత ఆక్రమణకు గురయ్యాయి అనే అంశాలపై తహశీల్దార్, విఆర్‌ఓలతో జాయింట్ కలెక్టర్ సమాచారం తీసుకున్నారు.

# విశ్వవ్యాప్తంగా తాగునీటి లభ్యత తగ్గుతోంది

**మంగళగిరి,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :** జీవరాశి మనుగడకు ప్రాణాధారమైన తాగునీటిని పొదుపుగా వాడుకోవడం అత్యంత ఆవశ్యకమని ఇదే విషయాన్ని దేశీయంగా విసృత ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నీటిపై పరిశోధనలుసాగిస్తున్న నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ ఆచార్య రాజశేఖర్ బాలసుబ్రమణియన్ పేర్కొన్నారు.వాతావరణంలో వస్తున్న మార్పులు నీటి కాలుష్యం,ఇతరత్రా కారణాల వల్ల చాలా ప్రాంతాల్లో తాగునీటి వనరులు తగ్గిపోయాయని ఆందోళన



వ్యక్తం చేశారు.ఏపిఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నీటి అవసరాలు-సవాళ్ళు-పరిష్కారాలు పేరిట రెండు రోజుల వర్క్‌షాప్ జరిగింది.దేశీయంగా అంతర్జాతీయంగా పేరున్న పలు యూనివర్సిటీల్లో నీటిపై పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలు,పేరున్న నిపుణులు వర్క్‌షాప్‌కు హాజరయ్యారు.అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని,సృజనాత్మకతను జోడించి స్వచ్ఛమైన నీటిన పెంచుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.వర్సిటీ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా మాట్లాడుతూ జల్ హీ జీవన్ అన్న నినాదాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.రిజిస్ట్రార్ ఆచార్య ప్రేమ్‌కుమార్ ముఖఅతిధి రాజశేఖర్ సుబ్రమణియన్ ను ఘనంగా సత్కరించి జ్ఞాపికను ప్రధానంచేశారు,కార్యక్రమంలో యూనివర్సిటీ డీన్ డాక్టర్ సివి టామి,రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజిత్,వర్క్‌షాప్ కార్యనిర్వాహకులు డాక్టర్ రంగభాష్యం,డాక్టర్ కౌశల్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రత్తిపాటిని కలిసిన బిజెపి నాయకులు

**చిలకలూరిపేట,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** చిలకలూరిపేట బిజెపి నాయకులు మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా రాబోయే కాలంలో భారతీయ జనతాపార్టీ తెలుగుదేశం కలిసి ముందుకు వెళ్ళాలని, ప్రజలకు మరింత దగ్గరగా చేరుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే అభివృద్ధి



పథకాల గురించి ప్రజలకు తెలియచేయాలని ప్రత్తిపాటి సూచించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఒబిసిమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి నాయకులు కష్టపడి పని చేశారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి అన్నారని తెలిపారు.

# సబ్‌జైల్‌ను తనిఖీ చేసిన న్యాయమూర్తి జియావుద్దీన్

**గురజాల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః** పట్టణంలోని సబ్‌జైలును శుక్రవారం గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి జియావుద్దీన్ తనిఖీ చేశారు. భోజనం, వైద్య సౌకర్యాలపై ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. న్యాయవాది కోసం అర్జీ దాఖలు చేసుకుంటే ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం వంటగది, స్టోర్ రూమ్‌లను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో



న్యాయమూర్తులు కె సత్యనారాయణ, పి అలేఖ్య, న్యాయవాది కలివెల ప్రభుదాసు, జైల్ సూపరింటెండెంట్ అచ్చినాయుడు, అదాలత్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# యరపతినేని, గురజాల గొప్పతనాన్ని గుర్తు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**పిడుగురాళ్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః** టీడీపీ ప్రయాణం, 2014లో ప్రభుత్వ ఏర్పాటులో గురజాల నియోజకవర్గం, యరపతినేని శ్రీనివాసరావు ప్రత్యేకత, ప్రాధాన్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరోసారి గుర్తు చేశారు. శుక్రవారం బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం జరిగిన టీడీఎల్పీ కీలక సమావేశంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. 2014లో టీడీపీ పునరాగమనం, ప్రభుత్వం ఏర్పాటులో ఇక్కడి నుంచే నాంది ప్రస్తావన జరిగిందన్నారు. 2013 సెప్టెంబర 1వ తేదీన ఆత్మగౌరవయాత్ర ఎక్కడి నుంచి మొదలుపెట్టాలని ఆలోచిస్తున్నప్పుడు యరపతినేని శ్రీనివాసరావు ముందుకొచ్చి గురజాల నియోజకవర్గం



నుంచి ప్రారంభించాలని కోరారని తెలిపారు. యాత్ర చేపట్టిన దగ్గర నుంచి యరపతినేని దగ్గరుండి యాత్రను విజయవంతం చేశారన్నారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో ఆ ఆత్మగౌరవ యాత్రలో విజయం సాధించి 2014లో అధికారంలోకి వచ్చామని గుర్తు చేసుకున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు..

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి నేతలు దౌర్జన్యానికి పాల్పడ్డారు : సీపీఎం నాయకులు

**వినుకొండ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి నేతలు దౌర్జన్యానికి పాల్పడ్డారని సిఐటియు నాయకులు కె. హనుమంత రెడ్డి, సీపీఎం పట్టణ కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు ఆరోపించారు. శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పట్టణం లోని 361 బూత్‌లో పీడిఎఫ్ అభ్యర్ధి



తరుపు ఏజెంటుగా ఉన్న బాలస్వామిపై తెదేపా పట్టణ అధ్యక్షులు ఆయూబ్‌ఖాన్ దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆయనపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని శావల్యాపురం,ఈపూరు, వినుకొండ, కొత్తపాలెం, నాగులవరం తదితర పోలింగ్ బూత్‌ల్లో దొంగ ఓట్లు వేయించడం జరిగిందని విచారణ చేసి రీపోలింగ్ నిర్వహించాలని కమీషనర్‌ను డిమాండ్ చేశారు.

# బడ్జెట్‌లో గిరిజన సంక్షేమానికి రూ.8,159 కోట్లు హర్షనీయం : ట్రైబల్ రైట్స్ ఫోరం నాయకులు

**వినుకొండ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** ఏపీ ప్రభుత్వం 2025-2026 బడ్జెట్ కేటాయింపుల్లో గిరిజన సంక్షేమానికి రూ.8,159 కోట్లు కేటాయించడం హర్షనీయమని ట్రైబల్ రైట్స్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మూడవ విష్ణునాయక్, కొడవతు మస్తాన్‌నాయక్ అన్నారు.



శుక్రవారం పట్టణంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు సీఎం చంద్రబాబునాయుడుకు, డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్‌కు, చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులుకు, ఆర్ధిక మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో దేవసోతూ వెంకటేశ్వర్లు నాయక్ పాల్గొన్నారు.

# పల్లె పండుగ అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలించిన ఎంపిడివో

**నూజెండ్ల,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** మండలంలోని మారెళ్ళవారిపాలెం, ములకలూరు తదితర గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సీపీ రోడ్లు, డ్రైన్లను ఎంపిడివో ఉమాదేవి శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో ఆంజనేయ రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టైలర్స్‌డే వేడుకలు

**పొన్నూరు, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా టైలర్స్ కుట్టే బట్టలను వేసుకోవడం ద్వారానే మనం అందంగా కనిపిస్తున్నామని, అలాంటి నైపుణ్యం ఒక్క దర్జీ వృత్తికే సాధ్యమని ఏఐటియుసి అధ్యక్షుడు ఆరేటి రామారావు అన్నారు. టైలర్స్ డే సందర్భంగా పట్టణంలో దర్జీలందరూ కలిసి ర్యాలీ నిర్వహించారు.



శరీరానికి అందమైన వస్త్ర ధారణ ముఖ్యమన్నారు. తోటమ్మతల్లి దేవాలయం వద్ద లక్ష్మీ డిజైనర్ షాపు వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కుట్టు యంత్రాన్ని ఎలియాస్ హూవే కనిపెట్టి ప్రపంచానికి పరిచయం చేశాడన్నారు. తొలుత ఎలియాస్ హువే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బండారు ఉమామహేశ్వరి, మాకాని సుధాకర్, షేక్ సుబాని, కరిముల్లా, రియాజ్, వెంకట్రావు, వహీద్, మల్లికార్జునరావుతదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

**పొన్నూరు, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ ఆధ్వర్యంలో ఆలపాటి సుబ్బారాయుడు బాలికోన్నత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సైన్సు ప్రయోగాల పట్ల



అవగాహన కలిగి ఉండడంతోపాటు ఆసక్తిని పెంచుకోవాలన్నారు. శాస్త్రవేత్తల జీవిత చరిత్రలను చదవడం ద్వారా వారి జీవిన విధానం, వారి ఏ విధంగా శాస్త్రవేత్తలు కాగలిగారో తదితర విషయాలు తెలుస్తాయన్నారు. ఈసందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు మన్నవ అనసూయాదేవి విద్యార్థులకు పలువురి మహిళల చిత్రల పటాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో జోన్ ఛైర్‌పర్సన్ పరాశరం రంగవల్లి, పరాశరం శేషుకుమారి, కృష్ణకుమారి, పి.లక్ష్మీకుమారి, విజయలక్ష్మి తదితరులున్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకునికి గాయాలు

**నరసరావుపేట క్రైం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** మండలంలోని చల్లగుండ్ల గ్రామానికి చెందిన పల్లపు శ్రీనివాస్ రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. తాపీ పనులు చేస్తూ జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. మధ్యాహ్న సమయంలో ద్విచక్ర వాహనంపై చల్లగుండ్ల నుండి నకరికల్లుకు వెళ్తు బట్టీ వద్దకు చేరే సమయంలో హైవే రోడ్డుపై లారీ అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొంది. ఈ ప్రమాదంలో శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డారు. సాయిబాబా గుడి మలుపు వద్ద స్థానికులు స్పందించి తలకు, రెండు కాళ్ళకు గాయాలైన శ్రీనివాస్‌ను 108 సహాయంతో చికిత్స నిమిత్తం నరసరావుపేటకు తరలించారు.

# బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుంది : దుర్గపద్మజా

**నరసరావుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధికి దోహదపడుతుందని ఎన్జీవో సంస్థ ప్రెసిడెంట్ ఆర్.కె.దుర్గపద్మజా శుక్రవారం అన్నారు. బడ్జెట్ అన్ని రంగాలను అభివృద్ధి చేసే విధంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలి సారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న నిధులను ఆయాశాఖలు పూర్తిగా పారదర్శకంగా ప్రజలకు చేరే విధంగా చూడాల్సిన అవసరం ఉందని స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు ఆర్.కె.దుర్గపద్మజా విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా సైన్స్ డే వేడుకలు

**నూజెండ్ల,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** మండలంలోని కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా



నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సి.వి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులన ఉద్దేశించి ఉపాధ్యాయులు ప్రసంగించారు.సైన్స్ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. నేడు అన్ని రంగాల్లో శాస్త్ర సాంకేతిక సేవలు విశేషంగా కొనసాగుతున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో ఇంచార్జి హెచ్‌ఎం టి. శ్రీనివాసరావు, సైన్స్ ఉపాధ్యాయులు ఎల్. అంజిరెడ్డి, ఎం. అన్నామని, ఉపాధ్యాయులు ఎల్. రామాంజిరెడ్డి, ఏఎస్ఎస్ సూర్యప్రకాశ్‌రావు పాల్గొన్నారు.

**వినుకొండ పట్టణంలో...**పట్టణంలోని విజేత కాన్సెప్ట్ స్కూల్ నందు జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు సి.వి రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్కోణాన్ని అలవర్చుకోవాలని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు సాయికుమార్, బ్రాహ్మయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**వినుకొండ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 1 నుంచి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి. సరోజాదేవి తెలియజేశారు. 3 నెలల వయసు పైబడిన పశువులన్నింటికి ఉచితంగా టీకాలు వేస్తామని పేర్కొన్నారు. వినుకొండ, నూజెండ్ల, శావల్యాపుర మండలాల పాడి రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



# పేదల చేయూతకు ఎంఎంయూత్ శ్రమిస్తుంది

**-అంజుమన్ కమిటి గౌరవాధ్యక్షుడు మహమ్మద్(మాము)**

**పొన్నూరు, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:** పేదలకు చేయూతనిచ్చేందుకు ఎంఎం యూత్ ఎప్పుడూ ముందుంటుందని అంజుమన్ కమిటి గౌరవాధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము) అన్నారు. పట్టణానికి చెందిన ఓ పేద ముస్లిం వైద్య ఖర్చుల నిమిత్తం ఎంఎంయూత్, ముబారక్ నగర్



యూత్‌ల సంయుక్త ఆధ్వర్యంలో రూ.15వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ నాగూర్, సభ్యులు పాల్గొన్నారు.

# విజ్ఞాన శాస్త్రం నూతన మార్గాలను సృష్టిస్తోంది

**-సైంటిస్ట్-ఎఫ్ కె.సోమశేఖరరెడ్డి**

**పొన్నూరు, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:** విజ్ఞాన శాస్త్రం మన జీవితాన్ని ప్రతి మూలలో ప్రభావితం చేస్తోందని....వైద్యం నుంచి సమాచార సాంకేతికత వరకు, జీవన శైలిలో నుంచి అంతరిక్ష పరిశోధనల వరకు శాస్త్రం నూతన మార్గాలను సృష్టిస్తోందని హైదరాబాద్ డిపార్టుమెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీలోని న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్సు మెటీరియల్స్ టెస్టింగ్ గ్రూప్ హెడ్, సైంటిస్ట్-ఎఫ్ కె.సోమశేఖరరెడ్డి అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో నేషనల్



సైన్స్‌డే సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని సైన్స్ ఇన్ 21 ఫస్ట్ సెంచరీ రీడిఫైనింగ్ ద హోరిజన్స్ ఆఫ్ ఫ్యూచర్ అనే ఇతి వృత్తంతో నిర్వహించారు. కార్యక్రమంలో సోమశేఖరరెడ్డి మాట్లాడుతూ 21వ శతాబ్దం శాస్త్ర సాంకేతికతల విప్లవంతో కొత్త రూపాన్ని సంతరించుకుందన్నారు. చంద్రయాన్, మార్స్ మిషన్, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం వంటి ప్రయోగాలతో మానవ జాతి కొత్త ప్రపంచాలను అన్వేషిస్తోందన్నారు. రీన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాలు, కాలుష్య నియంత్రణ మానవ జాతికి భవిష్యత్‌ను రక్షించడానికి సహాయపడుతున్నాయని చెప్పారు. ఈ శతాబ్దం విజ్ఞాన శాస్త్రాన్ని నూతన మలుపు తిప్పిన కాలమని, మన ఊహలకు అందని సాంకేతికత, అసాధ్యాన్ని సుసాధ్యం చేసే ఆవిష్కరణలు మన ముందు శాస్త్రవేత్తలు ఆవిష్కరించారన్నారు. అనంతరం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పలు పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు, మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర ఎంఎస రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంఇ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాధమిక స్థాయిలో సైన్స్ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయం : డిఇవో

**యడ్లపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** ప్రాధమిక స్థాయిలో విద్యార్దులు వివిధ రకాల వస్తువులను తయారు చేసి ప్రదర్శించటం చాలా అభినందనీయమని, చిన్న చిన్న పిల్లలు చాలా చక్కగా అన్ని ప్రయోగాలు వివరించారని,



విద్యార్దులలో ఇటువంటి కార్యక్రమాలు చిన్ననాటి నుండే అలవాటు పర్చాలని, ఇటువంటి కార్యక్రమాలు చేయాలన్న ఉద్ధేశం రావటం పాఠశాల హెచ్‌ఎమ్, ఉపాధ్యాయులను అభినందించాలని జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్ చంద్రకళ పేర్కొన్నారు. మండల పరిధిలోని మైదవోలు గ్రామంలోని మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో ప్రముఖ శాస్త్రవేత్త సీవి రామన్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సైన్స్ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు ఉన్న విద్యార్దులంతా సైన్స్‌కి సంబంధించిన ప్రయోగాలు, గణితానికి సంబంధించిన చతుర్విధ ప్రక్రియలను లెర్నింగ్ బై డూయింగ్ అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అన్ని వర్కింగ్ మోడల్స్ తయారు చేసారు. ఈ సందర్భంగా డిఇవో మాట్లాడుతూ ప్రాధమిక పాఠశాల స్థాయిలో ఇటువంటి సైన్స్ ఎగ్జిబిషన్ జరగడం చాలా సంతోషదాయకమని, చిన్న పిల్లలు చాలా చక్కగా వివరించారని, ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు కూడా వీరిని అదర్శంగా తీసుకొని వారిని ప్రోత్సహించి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అంకితభావంతో పనిచేస్తూ విద్యార్దుల కోసం ఎప్పుడూ వినూత్న రీతులలో పాఠాన్ని భోధించే ఉపాధ్యాయురాలు ఎన్



ఉమామహేశ్వరిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఇవో ఎంవి నాగరత్నం, సొలస పాఠశాల హెచ్‌ఎమ్ ఈవి శ్రీనివాసరావు, యడ్లపాడు జెడ్పీ హెచ్‌ఎమ్ విజయభారతి, బోయపాలెం డైట్ ఉపాధ్యాయులు యోగేశ్వర్, ఐటిసి సంస్థ ప్రతినిధి ఎస్‌కే సురేష్, పాఠశాల హెచ్‌ఎమ్ జీవి హేమలత, జి సతీష్‌కుమార్, ఎన్ ఉమామహేశ్వరి, షేక్ షహనాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

# పిహెచ్‌సీలో ల్యాబ్ నిర్మాణానికి పనులు ప్రారంభం

**యడ్లపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామంలోని ప్రాధమిక అరోగ్య కేంద్రంలో అదనపు నిర్మాణంలో బాగంగా వైద్యశాలలో ల్యాబ్ నిర్మాణానికి పనులు ప్రారంభమైనాయి. ఇందుకు సంబంధించి వివరాలను అర్ అండ్ బీ జెఈ సురేష్‌కుమార్ వివరిస్తూ పనులకు సంబంధించిన పర్యవేక్షణ నిర్వహించుతున్నామని, దీనికి 15వ అర్ధిక



సంఘం నిధుల ద్వారా నిర్మాణాలు చేపడుతున్నామని, ఇందులో ల్యాబ్‌కు సంబంధించిన అన్నిరకాల వసతులు ఏర్పాటుచేయటం జరుగుతుందన్నారు. పనులు ప్రారంభించామని, త్వరలోనే పూర్తిచేయటం జరుగుతుందని తెలిపారు.

# బాసట స్కాలర్‌షిప్ టెస్టులో విజయం సాధించిన విద్యార్థులు

**యడ్లపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** బాసట సామాజిక సాంస్కృతిక వేదిక యడ్లపాడు వారి అధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలల విద్యార్దిని, విద్యార్దులకు జరిగిన స్కాలర్‌షిప్ టాలెంట్ టెస్ట్ యొక్క ఫలితాలు విడుదల చేయటం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. విజేతలైన వారికి మే మాసంలో బాసట అధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ స్టడీ క్యాంప్ సందర్భంగా దాతల చేతుల మీదగా బహుమతులు అందజేటయం జరుగుతుందన్నారు. టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభను కనపరిచిన పాఠశాలగా లింగారావుపాలెం జడ్పీపాఠశాలను గుర్తించడం జరిగిందని,



అ పాఠశాలకు బ్లూ రిబ్బన్ మెమొంట్‌ను ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. మొత్తం పరీక్షలో పాల్గొన్న విద్యార్దులు 309కి గాను మొదటి బహుమతి 50వేల సాధించిన విద్యార్దిని బి యశస్వి జడ్పీ హైస్కూల్ లింగారావుపాలెం, రెండవ బహుమతి 30వేలు సాధించిన విద్యార్దిని ఎ గీతా శ్రీలక్ష్మి జెడ్పీ సొలస, మూడవ బహుమతి 20వేలు సాధించిన విద్యార్దిని ఎన్ మేఘనాశ్రీ జెడ్పీ లింగారావుపాలెం, నాల్గొవ బహుమతి 11వేలు సాధించిన విద్యార్ది ఎస్ నాగ అజయ్‌బాబు జెడ్పీ లింగారావుపాలెం, ఐదవ బహుమతి 9వేలు సాధించిన విద్యార్దిని డి హారిక జెడ్పీ లింగారావుపాలెం. కన్సలేషన్స్ బహుమతులు సాదించిన విద్యార్దులు కె అక్ష జెడ్పీ జాగ్గాపురం, బి రాజశేఖర్ జెడ్పీ తిమ్మాపురం, అబ్దుల్ అజాక్ జెడ్పీ యడ్లపాడు, హేమంత్ శ్రీ నీరజ్ జెడ్పీ వంకాయలపాడు పాఠశాల విద్యార్దులు ఉన్నారని తెలిపారు. ఈ స్కాలర్‌షిప్ ప్రతి సంవత్సరం కొనసాగించాలని కమిటీ నిర్ణయించిందని తెలిపిందన్నారు.

# శాస్త్రీయ వైజ్ఞానాభవృద్ధి ద్వారానే మానవాభ్యుదయం

**గుంటూరు విద్య,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :** ఆదిమ మానవుడి నుండి నేటి అధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ యుగం వరకు మనిషి ఎదుగుదలకు ఎందుకు? ఎలా? ఏమిటి? అన్న ప్రశ్నల నుండి వైజ్ఞానాభివృద్ధి చెందిందని విద్యార్థి దశలో సృజనాత్మకతో కూడిన శాస్త్రీయ ఆలోచనలకు శ్రీకారం చుట్టి దేశం గర్వించదగ్గ మేధోసంపన్న విద్యార్థులుగా ఎదగాలని కన్నా విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ కన్నా మాస్టారు పేర్కొన్నారు.స్థానిక రైలుపేట లోని కన్నా ఉన్నత పాఠశాల్లో సర్ సి.వి.రామన్ జయంతిని పురస్కరించుకొని "జాతీయ సైన్స్ దినోత్సవం" ఘనంగా జరిపారు.తొలుత సర్ సి.వి.రామన్ ప్రాంగణంలో ఆయనచిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన



అనంతరం విద్యార్థులే రూపొందించిన 300లకుపైగా భౌతిక,రసాయన,వృక్ష,మానవ జీవశాస్త్రాల ప్రదర్శన ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా కన్నా మాస్టారు మాట్లాడుతూ సైన్స్ బోధనాంశాల ను నేర్పటంతో పాటు మోడల్స్,ప్రయోగాలు ద్వారా విద్యార్థుల జ్ఞాపకశక్తి శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ "వికసిత్ భారత్" లక్ష్యాలకు అనుగుణంగా దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో అగ్రదేశాల సరసన నిలుస్తుందన్నారు.విద్యార్థులు ఐన్‌స్టీన్,న్యూటన్,మేరీ క్యూరీ,ఏపిజే అబ్దుల్ కలాం,జగదీష్ చంద్రబోస్ వంటి శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు శ్రీదేవి,సైన్స్ ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి చెరువును పరిశీలించిన మునిసిపల్ చైర్మన్

**చిలకలూరిపేట,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** పట్టణానికి మంచినీరు అందించే 52 ఎకరాల వద్దనున్న త్రాగునీటి చెరువును శుక్రవారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని టిడిపి నాయకులతో కలసి పరిశీలించారు.



ఈ సందర్భంగా రఫాని మాట్లాడుతూ రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆదేశించినట్లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మంచినీటి చెరువును సందర్శించడం జరిగిందని రఫాని అన్నారు. తాగునీటి ఎద్దడి లేకుండా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చొరవతో సాగర్‌నుండి విడుదలైన జలాలను రెండు చెరువులకు నింపటం జరిగిందన్నారు. అయితే వేసవి కాలం కాబట్టి పట్టణ ప్రజలు వీలైనంత పొదుపుగా మంచినీటిని వాడుకోవాలని రఫాని కోరారు. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు మంచినీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా లీకులు ఏర్పడిన చోట వేగవంతంగా మరమ్మత్తు పనులను చేయాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, కార్యదర్శి మద్దుమాల రవి పాల్గొన్నారు.

# నడికట్టు రామిరెడ్డి జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

**నాదెండ్ల,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** మండలంలోని చిరుమామిళ్ల గ్రామం నడికట్టు రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు.



ఉపాధ్యాయులు సివి రామన్ జీవిత విశేషాల గురించి విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లవరపు సుందరరావు, వి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**చిలకలూరిపేటరూరల్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** మండలంలోని పోతవరం గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయలో శుక్రవారం హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినిలకు పరీక్ష ప్యాడ్‌లు ఇతర సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ వైద్యురాలు అనిత



మాట్లాడుతూ బాలికలు ఆత్మ విశ్వాసంతో ధృడంగా ఉన్నప్పుడే పరీక్షలు బాగా రాయగలుగుతారని చెప్పారు. ఉపాధ్యాయురాలు గాదె రాణి మాట్లాడుతూ ఒక వ్యక్తి చదువుకుని స్థిరపడితే ఆ తర్వాత మూడు తరాలు అభివృద్ధి చెందుతాయన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షేక్ అఫ్రషూన్ ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జిసికెవిఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థుల విజయకేతనం

**గుంటూరు విద్య,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :** స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకట నారాయణ డిగ్రీ కళాశాల



విద్యార్థులు ఫిబ్రవరి 24న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోజరిగిన అంతర్ కళాశాలల పవర్ లిఫ్టింగ్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస రావు తెలిపారు. 155కేజీల విభాగం టి.నాగజ్యోతి బికాం, గోల్డ్ మెడల్,మరియు 93కేజీల విభాగం ఎస్‌కె అబ్దుల్ మతిన్ బికాం గోల్డ్ మెడల్ సాధించారు.ఈ సందర్భంగా శుక్రవారం కళాశాల్లో విద్యార్థులకు అభినందన సభ నిర్వహించ బడింది.ఈ కార్యక్రమానికి కళాశాల కమిటీ సభ్యులు కర్పూరపు సూర్య నారాయణ మరియు మాజేటి ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ మహంకాళీ శ్రీనివాస రావు మాట్లాడుతూ కాలేజీ స్థాపించినప్పటి నుండి క్రీడల్లో ఆసక్తి కలిగిన వారిని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా కోచ్ ఖ మ్రుద్దీన్ ను ప్రత్యేకించి అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు ఎ.శ్రీధర్, వై.చంద్రశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు తెలుసుకోవాలి

## -ఎన్ఎన్‌టి స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు,

**పొన్నూరు, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:** విద్యార్థులు శాస్త్రవేత్తల జీవిత చరిత్రలను చదివి, వారి మార్గాన్ని అనుసరించాలని ఎన్ఎన్‌టి పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివ నాగేశ్వరరావు అన్నారు. స్థానిక సాయినగర్‌లోని హైస్కూల్‌లో శుక్రవారం జాతీయ సైన్సు దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ సైన్సు ప్రయోగాలపై విద్యార్థులు అవగాహన, మక్కువ పెంచుకోవాలన్నారు. శాస్త్రవేత్తల జీవిత చరిత్రలను చదివి ఉన్నతులుగా ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా కట్టుకున్నాయి. జాతీయసైన్సు దినోత్సవ ప్రాముఖ్యతను ఇరువురు విద్యార్థులు సంబాషణ రూపంలో వివరించారు. శాస్త్రవేత్తలు సాధించిన విజయాలను పాట రూపంలో చదివి వినిపించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు.



# పదవీ విరమణ చేసిన కానిస్టేబుల్‌కు సత్కారం

**నరసరావుపేట క్రైం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు విభాగంలో ఉద్యోగ విరమణ చేసిన హెడ్ కానిస్టేబుల్ బాల బ్రహ్మానందరెడ్డిని శుక్రవారం ఎస్పీ కె.శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు వారు చేసిన సేవలను గుర్తు చేశారు. పదవీ విరమణ అనంతరం వారు సుఖ



సంతోషాలతో ఉండాలన్నారు. ఎటువంటి అవసరం ఉన్నా డిపార్ట్‌మెంట్‌పరంగా తమను నేరుగా కలవాలని ఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. బాల బ్రహ్మానందరెడ్డితో పాటు వారి సతీమణిని అధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సత్తిరాజు, డీఎస్పీ మహాత్మాగాంధీరెడ్డి, ఆర్.ఐ. గోపినాథ్, ఏవో రామారావు, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు మాణిక్యాలరావు పాల్గొన్నారు.

# కోటప్పకొండ తిరునాళ్లలో తెదేపా అరాచకాలకు పాల్పడింది : మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** కోటప్పకొండ తిరునాళ్ళలో తెలుగుదేశంపార్టీ అరాచకాలకు పాల్పడిందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరునాళ్ళ ఏర్పాట్లలో అధికారులు, టిడిపి పార్టీ పూర్తిగా విఫలమైందన్నారు. తిరునాళ్ళకు అందించే విఐపి పాసులు సైతం జారీ చేయలేని దుస్థితి నెలకొందన్నారు. 200 సంవత్సరాల చరిత్ర ఉన్న తిరునాళ్ళలో త్రికోటేశ్వరస్వామికి నిర్మించిన ప్రభపై కేవలం వైఎస్సార్‌సీపీ పాటలు పెట్టారని రూ.10 లక్షల విలువ చేసే డిజే సామాగ్రిని ధ్వంసం



చేశారన్నారు. కమ్మవారిపాలెం, యల్లమంద గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు గోనెపూడి ప్రభపై దాడికి పాల్పడి కమిటీ సభ్యులను దారుణంగా కొట్టారని, అడ్డు పడాల్సిన పోలీసులు ప్రభను గ్రామానికి తిరిగి పంపించడం అన్యాయమన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా తిరునాళ్లకు ఇటువంటి సంస్కృతి గతంలో లేదన్నారు. అర్వపల్లి గ్రామంలో తమ పార్టీ కార్యకర్తలు కోటేశ్వరరావు, రాంబాబు ఇళ్ళపై దాడి చేసి అమానుషంగా ఆడబిడ్డలను బయటకు తీసుకువచ్చి మరీ దారుణంగా కొట్టారన్నారు. ఖచ్చితంగా భవిష్యత్తులో ఇటువంటి దాడులకు మూల్యం చెల్లించుకుంటారన్నారు. తిరునాళ్ళలో పగటి సమయంలోనే మూడు గంటల పాటు ట్రాఫిక్ సమస్య తలెత్తిందని, సాయంత్రం సాక్ష్యాత్తు దేవాదాయశాఖామంత్రి రెండు గంటలకు పైగా ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారన్నారు. నరసరావుపేట బస్టాండ్‌లో మూడు గంటలకు పైగా ఒక్క బస్సు కూడా కనిపించకపోవడం తిరునాళ్ళ నిర్వహణలో అధికారుల వైఫల్యానికి సాక్ష్యంగా నిలిచిందన్నారు. కోటప్పకొండలో కోట్లాది రూపాయలతో రోడ్లు, శివ కుటుంబం, యల్లమంద బ్రిడ్జి నిర్మించామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# భూముల రీ సర్వే పనులు వేగవంతంగా పూర్తి చేయాలి : బాపట్ల జిల్లా కలెక్టరు

**బాపట్ల,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** భూముల రీ సర్వే పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు.బాపట్ల జిల్లా పర్చూరు మండలం రమణాయపాలెంలో భూములరీ సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద భూముల రీ సర్వే చేయడానికి ఎంపిక చేయబడిన గ్రామాల్లో సర్వే కార్యక్రమాలు పారదర్శగా చేపట్టాలని ఆయన అన్నారు. గ్రామాల్లో భూములకు సంబంధించి రీ సర్వే చేపట్టే ముందు రైతులకు నోటీసులు జారీ చేయాలన్నారు. గ్రామాల్లో రైతులందరికీ రీ సర్వే జరిగే విషయాన్ని పూర్తి స్థాయిలో తెలియజేయాలన్నారు. రీసర్వే విషయం గురించి రైతులకు ఫోన్ ద్వారా సమాచారం తెలియజేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు టామ్ టామ్ ల ద్వారా రీ సర్వే గురించి తెలియజేయాలన్నారు. రమణాయపాలెం గ్రామంలో రీ సర్వే పనులు మార్చి 13 నాటికి పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచనలు జారీ చేశారు. రమణాయ పాలెం గ్రామంలో



5వేల120మంది రైతులు ఉన్నారని వారికి సంబంధించి 6వేల227 ఎకరాలు భూములు రీ సర్వే చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.బాపట్ల పర్చూరు ఆర్ బి రహదారిలో 13వ కిలోమీటర్ వద్ద రోడ్డు మరమ్మత్తులు చేపట్టడానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.రమణా యపాలెం గ్రామంలో పొగాకు రైతులు తాము పండించిన పొగాకుకు సరైన గిట్టుబాటు ధర లేదని పొగాకు కొనుగోలు చేయడానికి ఎవరు కూడా ముందుకు రావడంలేదని గత సంవత్సరం 12వేల రూపాయలుధర ఉంటే ఈ సంవత్సరం 4 వేల రూపాయలు మాత్రమే ధర పలుకుతుందని పొగాకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఈ సందర్భంగా రైతులు కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఐటిసి ప్రతినిధులతో మాట్లాడి పొగాకు కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే రమణాయపాలెం గ్రామంలో రైతులకు రుణాలు ఇవ్వడంలో ఏపీజీబీ బ్యాంక్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సేవలు కూడా సక్రమంగా లేవని జాతీయ బ్యాంకును రమణాయ పాలెం గ్రామంలో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాదరావు, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా తహసీల్దార్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** పట్టణంలో స్వామి వివేకానంద చైతన్యభారతీ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. అధ్యక్షులు కొల్లిపర కాశీవిశ్వనాథం, డాక్టర్ శ్రీధర్, లక్ష్మీనారాయణలు సి.వి.రామన్ చిత్రపటానికి, డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. పి.సాంబశివరావు, లక్ష్మీనారాయణ, మురహరరావు, పూజల వెంకటకోటయ్య పాల్గొని మాట్లాడారు. విజ్ఞాన రంగంలో మన దేశం సాధిస్తున్న ప్రగతిని ఈ సందర్భంగా వివరించారు. యువత శాస్త్ర సాంకేతిక రంగాలలో జరుగుతున్న ఆవిష్కరణలను తెలుసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, వేదాద్రి, బాలాజీ, దేవరశెట్టి రవికుమార్, సుబ్రహ్మణ్యం, నారాయణ, కృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నప్రసాద వితరణ

**రాజుపాలెం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** అప్పాపురం నరేంద్ర ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణలో భాగంగా నిరుపేద రోగులకు, వారి సహాయకులకు ఉచితంగా భోజనాన్ని ఏర్పాటు చేశారు. డాక్టర్ శోభారాణి దాతలను అభినందించారు. డాక్టర్ జీవన జ్యోతి మాట్లాడుతూ కార్యక్రమానికి సహకరించిన జుజ్జూరి సురేష్ - వెంకట సునీతలక్ష్మి ల కుమార్తె శ్రావణి జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ, ఫిజియోథెరపి డాక్టర్ జీవనజ్యోతి, దివ్వెల శ్రీనివాసరావు, రామకోటేశ్వరరావు, నరసింహారావు, సీతాలు, భాస్కర్ పాల్గొన్నారు.



# కుట్టుమిషన్ సృష్టికర్త విలియన్ హోవేకు నివాళి

**రొంపిచర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో శుక్రవారం కుట్టుమిషన్ సృష్టికర్త విలియన్ హోవేకు ప్రకాష్‌నగర్ టైలర్స్ నివాళులర్పించారు. వెంకట్ టైలర్స్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాస్టర్ సురేష్ అధ్యక్షత వహించారు. కుట్టుమిషన్ సృష్టికర్త హోవే చిత్రపటానికి టైలర్స్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుట్టుమిషన్‌తో ప్రపంచంలో ఎంతో మంది తమ జీవితాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. లక్షలాది కుటుంబాలకు కుట్టుమిషన్‌తో విలియన్ హోవే జీవన మార్గం చూపారని మాస్టర్ సురేష్ తెలియజేశారు.



# ప్రధానోపాధ్యాయునికి సత్కారం

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** పట్టణంలోని ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్.ఖాదర్‌మస్తాన్ పాఠశాలకు చేసిన సేవలు మరువలేనివని మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు అన్నారు. పాఠశాల మాజీ పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎం.ఏడుకొండలు అధ్యక్షతన పదవీ విరమణ సభను నిర్వహించారు. కార్యక్రమంలోమండల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయునిగా ఆయన చేసిన సేవలను వక్తలు గుర్తు చేశారు. విద్యాశాఖాధికారి రాఘవేంద్రరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని బాధ్యతగా నిర్వహించారని కొనియాడారు. సన్మాన గ్రహీత షేక్.ఖాదర్‌మస్తాన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకరించిన ఉపాధ్యాయులకు, అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



# ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి

**కర్లపాలెం,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని కర్లపాలెం ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ భార్గవి హై స్కూల్ నందు శుక్రవారం జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలలో శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేటువంటి విధంగా శ్రీ భార్గవి యాజమాన్యం విద్యార్థుల చేత ప్రాజెక్టులను చిన్న వయసులోనే తయారు చేయించటం అభినందనీ యమన్నారు. విద్యార్థులు తాము చేసిన ప్రాజెక్టులను చక్కగా వివరించారు. అనంతరం ప్రాజెక్టులను తయారు చేయడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రెటరీ కరస్పాండెంట్ పివి సురేష్ ప్రిన్సిపాల్ లక్ష్మీ,సైన్స్ ఉపాధ్యాయులు పి వేణు, లత, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సాహితి, కుమారి, సునీత,రిజ్వానా, దివ్య, ప్రసన్న, చక్రవర్తి, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఏయంజి పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**చిలకలూరిపేటటౌన్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** పట్టణంలోని ఏయంజి విద్యాసంస్థలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏయంజి డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతి పర్యవేక్షణలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులచే సైన్స్‌కు సంబందించిన వివిధరకాల ప్రయోగాలు, ప్రాజెక్ట్‌ల నమూనా ఆకృతులను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను ఏయంజి విద్యాసంస్థల ఎడ్యుకేషనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ రబ్బీపుతిరాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 64 రకాల సైన్స్‌కు సంబంధించిన అంశాలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృపాదానం, సైన్స్ ఉపాధ్యాయులు, డైట్ కళాశాల విద్యార్థులు, నర్సింగ్ స్కూల్ విద్యార్థినిలు పాల్గొన్నారు.



# 10తరగతి విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు

**రెంటచింతల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** పదో తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాల సాధనకు మార్గదర్శకాలని జిల్లా ఎస్పీ సాధికారిత అధికారి శివనాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ శాఖ హాస్టల్స్‌లో చదువుతున్న పదో



తరగతి విద్యార్థులకు ప్రేరణ - శిక్షణ తరగతుల్లో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందని పేద విద్యార్థులకు ఉచితంగా విద్య, హాస్టల్ వసతి కల్పిస్తుందని తమ అభిప్రాయం వ్యక్తపరిచారు. విద్యార్థులకు పరీక్షల పట్ల భయాన్ని తొలగించేందుకు ప్రభుత్వం ప్రేరణ తరగతులను నిర్వహిస్తుందన్నారు. వసతి గృహాల్లో ఇచ్చిన మెటీరియల్‌తో బాగా చదవడంతోపాటు నిష్ణాతులైన ఉపాధ్యాయుల సూచనలతో నిర్వహించే ప్రేరణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వచ్చాయన్నది విద్యార్థులు ఆలోచించకుండా, వారి భవిష్యత్ లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలన్నారు. ఏఎస్ డబ్ల్యూఓ సుజాతకుమారి మాట్లాడుతూ తల్లిదండ్రులకు చదువు విలువ బాగా తెలుసు కాబట్టే మిమ్మల్ని కష్టపడి చదివిస్తున్నారన్నది గుర్తుంచుకోవాలన్నారు. విద్యార్థులను బాగా చదివించడం మా బాధ్యత అని పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలతో హాస్టల్స్ నుంచి బయటకు వెళ్లి ఉన్నత చదువులు అభ్యసించాలని సూచించారు. కార్యక్రమంలో సైకాలజిస్టు ప్రత్యూష మాట్లాడుతూ పదో తరగతి తర్వాత చదివే చదువులు మీ జీవితానికి ఎంతో



ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులకు పరీక్షలపై ఉండే భయాన్ని పోగొట్టేలా వారిని చైతనయ పరుస్తూ ప్రేరణ కలిగించాలన్నారు. స్థానిక స్టేట్‌బ్యాంకు మేనేజరు ఆంజనేయులు నాయక్ పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు బహూకరించారు. కార్యక్రమంలో వార్డెన్లు అరుణకుమారి, నూరుల్లా బేగ్, గోపాల్‌నాయక్, మాధవీలత, శిరోమణి, రాణమ్మ, వివిధ వసతిగృహాల సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణవేణిలో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో సైన్స్ డే వేడుకలను ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో శుక్రవారం నిర్వహించారు. అజ్ఞానం నుండి జ్ఞానాన్ని ప్రసాదించే విధంగా శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ 1928లో రామన్ ఎఫెక్ట్ కనుగొన్నారన్నారు. ఫిబ్రవరి 28వతేదీని నేషనల్ సైన్స్ డేగా ప్రకటించారని తెలియజేశారు. వికసిత భారత్ కోసం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మానవ సంక్షేమం కోసం జరుపుకుంటున్నామని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు సతీష్, యోగేశ్వరరావు, సుమలత, చంద్ర, చెన్నకేశవ, అప్సర పాల్గొన్నారు.

**కెరిడ్జ్ పాఠశాలలో...**

కెరిడ్జ్ పాఠశాలలో సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ బర్నబాస్ ప్రత్యేక కార్యక్రమాలను పర్యవేక్షించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. సైన్స్ డే ప్రాధాన్యతను తెలియజేశారు. విద్యార్థులు గడిచిన విద్యా సంవత్సరంలో నేర్చుకున్న కంప్యూటర్ పరిజ్ఞానాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆవిష్కార్ - 2025 వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. విద్యార్థి దశ నుండే వైజ్ఞానిక రంగంలో జరుగుతున్న నూతన పద్ధతులు, అభివృద్ధిని తెలుసుకోవాలన్నారు. సాంకేతికతను అందుకోవడం ద్వారా విద్యార్థులు తమ ఆశయాలను సాధించుకోవచ్చన్నారు. పట్టణంలో అనేక పాఠశాలల నుండి వైజ్ఞానిక ప్రదర్శనకు వందల సంఖ్యలో విద్యార్థులు హాజరు కావడం సంతోషమని సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ప్రదర్శనలో పాఠ్యాంశాల నుండి అనేక నూతన ఆవిష్కరణలను విద్యార్థులు ఏర్పాటు చేసి ఆకట్టుకున్నారు. కళాశాల డీన్ లక్ష్మిసురేఖ, ప్రిన్సిపాల్ సి.హెచ్.మల్లికార్జునరావు, కె.కృష్ణారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కోటప్పకొండ ఆర్టీసీ ఆదాయం రూ.71,70,153లు

నరసరావుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : కోటప్పకొండ తిరునాళ్ళకు ఆర్టీసీ ఆదాయం రూ.71,70,153లు వచ్చినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసరావు శుక్రవారం తెలియజేశారు. గత ఏడాది కోటప్పకొండ తిరునాళ్ళకు రూ.69,07,997లు రావడం జరిగిందన్నారు. ఈ ఏడాది ఆదాయం రూ.2,62,156లు అధికంగా వచ్చాయన్నారు. ట్రాఫిక్ సూపర్‌వైజర్లు, మెకానిక్, సెక్యూరిటీ, డ్రైవర్లు, కండక్టర్లు, కార్యాలయ సిబ్బందికి జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు. త్రికోటేశ్వరస్వామి దీవెనలు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని ఈ సందర్భంగా జిల్లా ఆర్టీసీ అధికారి ఎస్.వి.శ్రీనివాసరావు ఆకాంక్షించారు.

# రాష్ట్ర పునర్ నిర్మాణానికి పునాదిగా బడ్జెట్ : కొమ్మాలపాటి శ్రీధర్

**నరసరావుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** రాష్ట్ర పునర్ నిర్మాణానికి పునాదిగా బడ్జెట్ ఉందని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సిఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రభుత్వం అద్భుతమైన బడ్జెట్‌ను అందించిందన్నారు. కూటమి ప్రభుత్వం తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రూ.3,22,359 కోట్లతో బడ్జెట్ కేటాయింపులు చేసి స్వర్ణాంధ్ర నిర్మాణానికి ప్రభుత్వం బాటలు వేసిందన్నారు. ప్రజా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సిఎం నారా చంద్రబాబునాయుడుకు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రపంచ దేశాల్లో ప్రజ్వరిల్లిన భారత కాంతిపుంజం సీవీ రామన్

**రెంటచింతల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** విజ్ఞాన రంగంలోని భౌతిక శాస్త్రంలో మెరిసి నోబెల్ బహుమతి అందుకున్న సర్ సీవీ రామన్ ప్రపంచ దేశాల్లో ప్రజ్వరిల్లిన భారత కాంతిపుంజం అని ఉత్తమ ఉపాధ్యాయిని, భారత మహిళా శిరోమణి అవార్డు గ్రహీత ఎం.చిన్నమ్మ పేర్కొన్నారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ఫాతిమా విద్యానికేతన్‌లో జరిగిన



కార్యక్రమంలో ఆమె పాల్గొని విద్యార్థులు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు తిలకించి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తలమానికమైన పరిశోధనలతో విజ్ఞాన రంగంలో శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మేధావి సర్ సీవీ రామన్ చిరస్మరణీయులన్నారు. భౌతిక శాస్త్రంలో రామన్ చేసిన విశేష కృషికి నోబెల్ బహుమతి పొందిన ఘనతతో తొలి ఆసియావాసిగా చరిత్ర సృష్టించారన్నారు. భౌతిక శాస్త్రంలో రామన్ అపార సేవలకు గుర్తింపుగా ఆయన గౌరవార్థం సైన్స్‌డేను నిర్వహించుకుంటూ స్మరించుకోవడం గర్వకారణమన్నారు. దేశ అభివృద్ధిలో సైన్స్ కీలకపాత్ర పోషిస్తుందని, రామన్ స్ఫూర్తి ప్రేరణతో విద్యార్థులు సైన్స్ రంగం పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. సైన్స్ ప్రదర్శనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఫాతిమా మర్రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు వై.స్టెఫీస్టార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రజలు వాట్సాప్ గవర్నెన్స్ సేవలను వినియోగించుకోవాలి : నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు కార్పొరేషన్ ఫిబ్రవరి, 28 ప్రభాతవార్త :** ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 95523 00009 నంబర్ ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రారంభించిందని, ప్రజలు కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగకుండా, వారి అవసరాలకు అనుగుణంగా సేవలు ఇంటి దగ్గర నుంచి అందించడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఏదైనా సమస్య కోసం రోజుల తరబడి తిరగకుండా ఉండేందుకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, ప్రజలు ఇబ్బంది పడకుండా వివిధ పౌర సేవలను త్వరగా అందించడానికి వాట్సాప్ గవర్నెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండా ఇంటి దగ్గర నుంచే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వం పరిష్కరించనుందని, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆస్థి, ఖాళీ స్థల, నీటి మీటర్ల పన్ను విధింపు, చెల్లింపు, వివాహ నమోదు, డ్రైనేజ్ కనెక్షన్, నూతన ట్రేడ్ లైసెన్స్ ధరఖాస్తు, ఫీజుల చెల్లింపు వడ్డీ 32 మున్సిపల్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏదైనా సమాచారాన్ని ప్రజలకు పంపించేందుకు ఈ వాట్సాప్ అకౌంట్ నుంచే అధికారిక సమాచార మెసేజ్‌లు పంపిస్తుందని, ఉదాహరణకు వర్షాలు, వరదలు, విద్యుత్ మరమ్మతులు, ఎమర్జెన్సీ, హెల్త్, పర్యాటకం, వ్యవసాయం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి సమాచారాన్ని అందిస్తారన్నారు. ప్రజలు తమ వినతుల్ని, ఫిర్యాదుల్ని ఈ వాట్సాప్ నంబర్‌కు మెసేజ్ చేసిన వెంటనే ఓ లింక్ వస్తుందని, అందులో పేరు, మొబైల్ నంబర్, అడ్రస్ నమోదు చేసి, వినతి, సమస్య ఏంటో టైప్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ ప్రక్రియ తర్వాత వారికి ఒక రిఫరెన్స్ నంబరు పంపిస్తారని, దాని ద్వారా ప్రజలు తమ వినతికి సంబంధించిన స్టేటస్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవచ్చని తెలిపారు. కనుక నగర ప్రజలు ప్రభుత్వ సేవలు ప్రజలకు వేగంగా అందేలా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వాట్స్ అప్ గవర్నెన్స్ ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శుక్రవారం పాల్గొన్నారు. 2025-2026 బడ్జెట్ సమావేశానికి సంబంధించి వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ అన్నివర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా ఉందన్నారు. ఎటువంటి ప్రజా సంక్షేమ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీగా నిధులు కేటాయించడం పట్ల ఎమ్మెల్యే అరవింద్‌బాబు హర్షం వ్యక్తం చేశారు. అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని పునర్ నిర్మించే దిశగా బడ్జెట్ ఉందన్నారు. సమాజంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను ధ్వంసం చేసిందని విమర్శించారు. అమరావతి రాజధానిగా ప్రగతిపథంలో రాష్ట్రాన్ని నడిపేందుకు ప్రభుత్వం అద్భుతమైన బడ్జెట్‌ను ప్రజలకు అందించిందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు.



## ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగించుకోవాలి : ఏపివో రవి

**కొల్లిపర, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** ఉపాధిహామీ పథకాన్ని కూలీలు సద్వినియోగించుకోవాలని ఏపివో రవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చివలూరు, అత్తోట, కొల్లిపర గ్రామాల్లో ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ద్వారా పేద ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ అజయ్, ఫీల్డ్ అసిస్టెంట్లు వల్లభాపురం బుజ్జిబాబు, కనపర్తి సాగర్, వి.రాజేంద్ర కోటేశ్వరరావు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## బడ్జెట్‌తో అన్ని రంగాలకు మేలు

### -తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్

**గుంటూరు కార్పొరేషన్ ఫిబ్రవరి, 28 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రంగాలకు మేలు జరుగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. అన్ని రంగాలకు న్యాయం చేసే విధంగా బడ్జెట్ ఉందని ఆయన ప్రశంసించారు. తల్లికి వందనం పాఠశాల విద్య, ఉన్నత విద్య, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, దీపం పథకం, మధ్యాహ్న భోజన పథకం, అన్నదాత సుఖీభవ తో పాటు పలు రంగాలకు న్యాయం చేసే విధంగా బడ్జెట్ ఉందని ఆయన పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ కూడా ఇటువంటి బడ్జెట్ ఏర్పాటు చేయలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఈ బడ్జెట్ను రూపొందించారని పేర్కొన్నారు.



## సుమేధ సైన్స్ కార్నివాల్ ఫిబ్రవరి 2025

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** స్థానిక ఎన్జీజీవో కాలనీ సుమేధ హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించినటువంటి సైన్స్ కార్నివాల్ ఘనంగా జరిగింది. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి మరియు చైర్ పర్సన్ మల్లేశ్వరీ సైన్స్ కార్నివాల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్నివాల్ లోని ప్రతి సైన్స్ ఎగ్జిబిషన్ నుసందర్శించి ఆ ఎగ్జిబిట్స్ ఎలా తయారుచేశారు. మానవ మనుగడకు ఉపయోగాలు ఎంటి అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారిలో విజ్ఞానాని పెంపొందించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సివి రామన్ ఎసమాజానికి అందించిన భౌతిక శాస్త్రపరమైన విజ్ఞాన సేవలు ఎనలేనివన్నారు. నేటి విద్యార్థులు అలాంటి మహానుబావుల అడుగుజాడలను అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులకు సూచనలిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడు గోవాడ శ్రీబాలకోటేశ్వరస్వామి కానుకల హుండీలు లెక్కింపు

అమృతలూరు, ఫిబ్రవరి 28, ప్రభాత వార్త: మహాశివరాత్రి సందర్భంగా గోవాడ శ్రీ బాలకోటేశ్వరస్వామికి భక్తులు సమర్పించిన కానుకల హుండీల లెక్కింపు మార్చి 1వ తేది ఉదయం 10గంటలకు దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఇఒ బి.అశోక్‌కుమార్ తెలిపారు. ఈ సంవత్సరం మహాశివరాత్రికి వేలం పాటలు, అభిషేకాలు, దర్శనాలు, విళారాలు, లడ్డు ప్రసాదం, షాపుల అద్దెలకు వచ్చిన ఆదాయం రూ.36, 95,391లు, గత సంవత్సరం వీటికి మహాశివరాత్రికి వచ్చిన ఆదాయం రూ.34,80,396లు. అయితే గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రూ.2,14,995లు పెరిగింది. హుండీ లెక్కింపుతో శ్రీబాలకోటేశ్వరస్వామి ఆదాయం ఇంకా పెరుగుతుందని ఇఒ తెలిపారు. అభిషేకాల ద్వారా వచ్చిన ఆదాయం రూ.8,68,600లు, దర్శన టిక్కెట్ల ద్వారా వచ్చిన ఆదాయం రూ.5,97,240లు, ఖాళీ స్థలం టెండరుకు రూ.15లక్షలు, కొబ్బరి కాయల అమ్మకం వేలంపాటకు రూ.1,65,000లు, కొబ్బరి చెక్కల వేలం పాటకు రూ.85వేలు, షాపుల అదె్దకు 2,30,000లు, భక్తులు చెల్లించిన విరాళాల ద్వారా రూ.89,451లు మొత్తం ఆదాయం రూ.36,95,391లు వచ్చినట్లు ఇఒ తెలిపారు.. ఫిబ్రవరి 28వ తేది శివరాత్రి తరువాత మూడవ రోజు కూడా వివిధ ప్రాంతాల నుండి శ్రీబాలకోటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణము సందడి నెలకొంది.

## నెహ్రూనికేతన్‌లో సైన్స్ ఎక్స్‌పో

**తెనాలి, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త) :** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూనికేతన్ చిన్నారులు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ వి.దాసరి పర్యవేక్షణలో శుక్రవారం ఉదయం సైన్స్ ఎక్స్‌ఫో నిర్వహించారు. అడవులను పరిరక్షించుకోవడం, నీటిని సంరక్షించుకోవడం, అగ్నిపర్వతాల నమూనా, వ్యోమగాముల చిత్రపటాలు, సౌరకుటుంబం నమూనా, చెట్లను కాపాడుకొని పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ఇత్యాది అంశాలను ప్రదర్శించారు. కొందరు బాల బాలికలు అనేక మంది శాస్త్రవేత్తల చిత్ర పటాలను ప్రదర్శించి వారు కనుగొన్న వస్తువుల వివరాలు, అవి నేడు మనకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయనే విషయాలను సవివరంగా తెలియజేశారు. ఆ తరువాత చిన్నారులు పాఠశాల నుండి ర్యాలీగా బయలుదేరి సైన్స్‌కు సంబంధించిన నినాదాలు చేస్తూ చార్టులను ప్రదర్శిస్తూ వాతావరణ కాలుష్యాన్ని అరికట్టాలి, ధరిత్రిని కాపాడాలి, నీటిని పరిరక్షించాలి, సైన్స్‌పట్ల అవగాహన పెంచుకోవాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బాలబాలికలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వ్యాధి నిర్ధారణ పరీక్షలపై అవగాహన సదస్సు

**తెనాలి, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేయుచున్న ల్యాబ్ టెక్నీషియన్లకు వ్యాధి నిర్ధారణ పరీక్షలపై సదస్సు నిర్వహించారు. శుక్రవారం పాత గవర్నమెంట్ హాస్పటల్‌లో సహాయ మలేరియా అధికారి కార్యాలయంలో సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తపూతల నమూనాల సేకరణలోను, సేకరించిన నుంచి ఎప్పటికప్పుడు స్టెయిన్ చేసి వ్యాధి నిర్ధారణలో సిబ్బంది బాధ్యతాయుతంగా ఉండాలని కోరారు. నిర్దేశించిన లక్ష్యములను తప్పక సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, అందెబాల చంద్రమౌళి, రవికుమార్, దీపాల శ్రీనివాసరావు, బండారు మల్లేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ షేక్ రషీద్, షేక్ నవీద్, దీపాల శ్రీనివాసరావు, శరణ్, వేణుగోపాల్, కరిముల్లా, ల్యాబ్ టెక్నీషియన్లు, మలేరియా, ఫైలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**చిలకలూరిపేటరూరల్, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:** మండలంలోని పోతవరం గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయలో శుక్రవారం హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినిలకు పరీక్ష ప్యాడ్‌లు ఇతర సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ వైద్యురాలు అనిత మాట్లాడుతూ బాలికలు ఆత్మ విశ్వాసంతో ధృడంగా ఉన్నప్పుడే పరీక్షలు బాగా రాయగలుగుతారని చెప్పారు. ఉపాధ్యాయురాలు గాదె రాణి మాట్లాడుతూ ఒక వ్యక్తి చదువుకుని స్థిరపడితే ఆ తర్వాత మూడు తరాలు అభివృద్ధి చెందుతాయన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షేక్ అఫ్రఫూన్ ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## ముస్లింలకు అండ తెలుగుదేశం జండా

### -తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ సెక్రెటరీ ఖలీలుద్దీన్

**గుంటూరు కార్పొరేషన్ ఫిబ్రవరి, 28 ప్రభాతవార్త :** జనరంజకమైన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ చరిత్ర బడ్జెట్లో 2025 నందు అల్పసంఖ్యాక వర్గాల (మైనారిటీల) బడ్జెట్ కొరకు 5434 కోట్లు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి ఉప ముఖ్య మంత్రి, కొణిదెల పవన్ కళ్యాణ్ కి మైనారిటీ న్యాయ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫారుక్‌కి రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఎంఏ షరీఫ్ కి టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ సెక్రెటరీ మహమ్మద్ ఖలీలుద్దీన్ ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా ఖలీలుద్దీన్ మాట్లాడుతూ ఇది జనారంజకమైన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుంది అన్నారు. మైనార్టీల అభివృద్ధికి ఎన్నడూ తెలుగుదేశం పార్టీనే ఆదుకుంటుంది అని గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉర్దూ యూనివర్సిటీ కి 2000 ఎకరాలలో ఏర్పాటు, నాంపల్లిలో హాజ్ హౌస్ నిర్మాణం, పాతబస్తీ అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం, ప్రస్తుతం కడపలో హాజ్ హౌస్ 90 పూర్తి చేయడం జరిగింది. ఇమామ్ మొజాన్ లకు జీతాలు మొదలుపెట్టింది టీడీపీ పార్టీనే అంతేకాక ముస్లిం వెనుకబడిన వారినీ దుకాణ్ మకన్, ఆదరణ పథకం, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది టీడీపీనే షాదిఖానా, ఖాబరస్తాన్ లకు నిధులు కేటాయించి అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర చరిత్రలో 5434 కోట్ల బడ్జెట్ కేటాయించడమే దానికి నిదర్శనమని ఈ సందర్భంగా తెలియజేశారు. రేపటి నుండి మొదలుకాబోతున్న రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులు 1గంట ముందే ఆఫీస్ల నుండి పోవుటకు అనుమతించబడింది. నమాజ్ కొరకు మసీద్ లలో అవసరమైనా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారిచేయటం ఎంతో సంతోషదాయకమని ఖలీలుద్దీన్ ఎన్ డిఏ ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలియజేసారు.



## మాచర్ల పట్టణంలో ఘనంగా టైలరింగ్ డే

**మాచర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** పట్టణంలోని మెడికల్ హాలు అసోసియేషన్ భవనంలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో టైలరింగ్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణం, పరిసర గ్రామాల్లో టైలరింగ్ వృత్తిలో పెద్దలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పఠాన్ నాగుల్‌మీరా, నాగూర్‌వలి ఆధ్వర్యంలో పఠాన్ బుడేసాహెబ్ స్మారక జ్ఞాపికలతో పాల్వాయి గ్రామానికి చెందిన కాకునూరి వెంకటేశ్వర్లు, న్యూ గోల్డెన్ టైలర్ వేల్పుల దానియేలు, గోపి టైలర్స్ చల్లా గోపిరెడ్డి, శిరిగిరిపాడు గ్రామానికి చెందిన కారంపూడి శివనాగిరెడ్డి, లక్ష్మీ సాత్విక లేడీస్ టైలర్స్ బొట్ల సుజాతను రోటరీకన్లబ్ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి, సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మీ, రోటరీ గవర్నర్ కొండవీటి రామకోటయ్య ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యప్రసాద్, శివ మెడికల్స్ గోనుగుంట్ల రామ్మూర్తి, చెరుకూరి నరసింహారావు, ఇక్కుర్తి శంకర్, కోనేరు శంకర్, మారేపల్లి లక్ష్మీనారాయణ, ఎస్‌బీఐ శర్మ, కాశి, యలమంద, కర్నాటి వాసు, పోలూరి శ్రీనివాసరావు, గుండా నాగేశ్వరరావు, కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపల్ యనమదల వెంకట్రామయ్య, ప్రతిభా పాఠశాల ప్రిన్సిపల్ మర్రి వెంకటనారాయణ, ఆంజనేయశాస్త్రి, పట్టణ, పరిసర గ్రామాలకు చెందిన టైలర్స్ పాల్గొన్నారు. టైలరింగ్ రంగంలో వస్తున్న వివిధ నైపుణ్యాలను మరింతగా అధ్యయనం చేసి అభివృద్ధి చెందాలని వక్తలందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పఠాన్ నాగుల్‌మీరా, పఠాన్ నాగూర్‌వలిలను రోటరీక్లబ్ సభ్యులు, టైలర్స్ అభినందనలు తెలిపారు.



## నేడు పింఛన్ల పంపిణీ

**మాచర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** మాచర్ల పురపాలక సంఘంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించనున్నట్లు కమిషనర్ వేణుబాబు తెలిపారు. మార్చి నెలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు శనివారం ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమవుతుందన్నారు. పట్టణంలో 6363 మంది లబ్ధిదారులకు రూ.2,79,62,000 నగదు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఇళ్ల వద్దనే సచివాలయాల సిబ్బంది, అధికారులు పంపిణీ చేస్తారని, లబ్ధిదారులు అందుబాటులో ఉండాలని కోరారు.

## నారాయణ స్కూల్‌లో ఘనంగా సైన్స్‌డే వేడుకలు

**మాచర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని స్థానిక నారాయణ స్కూల్‌లో సైన్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ ఉల్లారెడ్డి మాట్లాడుతూ మన దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. ఫిబ్రవరి 28, 1928న సర్ సీవీ రామన్ తన రామన్‌ఎఫెక్ట్‌ను కనుగొన్నాడు. ప్రపంచ వ్యాప్తంగా భారతదేశానికి ఎనలేని గుర్తింపు తెచ్చారన్నారు. దానికి గుర్తుగా భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. భారతదేశ ఖ్యాతిని నలుదిశలా చాటిన శాస్త్రవేత్తల కృషి మరువలేనిదన్నారు. అనంతరం పాఠశాల చిన్నారులు తయారు చేసిన పలు రకాల సైన్స్‌ప్రాజెక్టులను క్షుణ్ణంగా పరిశీలించి ఉత్తమమైన వాటికి బహుమతులు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఏజీఎం లక్ష్మణ్‌రెడ్డి, కోఆర్డినేటర్ భద్రారెడ్డి, ఇన్‌ఛార్జిలు ఆంజనేయులు, ఉదయలక్ష్మి, సునీత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివకిరణ్‌రాజు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## టైలర్స్‌కు సత్కారం

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా శుక్రవారం పట్టణంలోని రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పూనూరి కృష్ణకుమారి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా బత్తుల మురళీ హాజరయ్యారు. కేశవరావు, చేగు వెంకటేశ్వరరావు, సౌజన్య, శ్యామలాదేవి, వెంకటసుబ్బారావు పాల్గొన్నారు. 25 సంవత్సరాలు పైబడి టైలరింగ్ వృత్తిలో సేవలందిస్తున్న నేరెళ్ళ విజయలక్ష్మి, సీతా మహాలక్ష్మి, నాగలక్ష్మి, ధనలక్ష్మి, షబీన, మౌలాబి, అంజని, సుభాని, విజయ తదితరులను సత్కరించారు. టైలర్స్ సేవలను కొనియాడారు.



## రోడ్డు పక్కనే కాలం చెల్లిన మాత్రలు

**పెదకూరపాడు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెదమద్దూరు గ్రామంలో కాలం చెల్లిన టాబ్లెట్లు, టానిక్ సీసాలను రోడ్డు పక్కనే పడవేశారని స్థానిక ప్రజలు తెలిపారు. కాలం చెల్లిన వాటిని కాల్చివేయడం కానీ, గుంతతవ్వి అందులో వేయడం కానీ చేయకుండా రోడ్డు పక్కనే పడేశారని వారు అన్నారు. చిన్నపిల్లలు ఆటలాడుకుంటూ అటువైపుకు వెళ్ళి ఆ మాత్రలను తింటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. నోరులేని మూగ జీవాలు ఆహారంతో పాటు మాత్రలు నమిలి తీసుకుంటే ప్రమాదమని ప్రజలు అంటున్నారు.



## ప్రాథమికోన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం

**పెదకూరపాడు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వైకుంఠపురం ప్రాథమికోన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ టీచర్ ఇందిరా మాట్లాడుతూ కొత్త కొత్త విషయాలను కనిపెట్టాలనే ఆలోచనలను విద్యార్థులు దృష్టిలో ఉంచుకొని విద్యారంగంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆమె కోరారు. సైన్స్ అనేది ఎంతో విజ్ఞానాన్ని నేర్పిందని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అంకిత భావంతో పోలీసు శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయం

### -పదవి విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి సత్కారం

**బాపట్ల, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:** అంకిత భావంతో పోలీసు శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ అన్నారు. పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధతతో విధులు నిర్వహించి పోలీసు శాఖకు విశేష సేవలు అందించి పదవి విరమణ పొందుతున్నందున పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. పదవి విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని కుటుంబంతో ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. పదవీ విరమణ పొందిన వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పదవీ విరమణ పొందినప్పటికీ మీరు పోలీస్ కుటుంబ సభ్యులేనని, ఎలాంటి సమస్య ఉన్నా, ఎప్పుడైనా తమ దృష్టికి తెస్తే పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. జూనియర్ అసిస్టెంట్ గా బాపట్ల డిపిఒ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ముచ్చ సాయిబాబా 1993వ సంవత్సరంలో ఆఫీస్ సబార్డినేట్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి ఒంగోలు పిటిసి నందు, ఒంగోలు డిపిఒ నందు విధులు నిర్వహించారు. 32 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి జూనియర్ అసిస్టెంట్ గా బాపట్ల డిపిఒ. నందు విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందారన్నారు. బాపట్ల ఏఆర్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పాతూరి వీరస్వామి 1991లో ఏపీఎస్పీ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించారన్నారు. హైదరాబాద్ ఫస్ట్ బెటాలియన్ లో విధులు నిర్వహించి కన్వర్షన్ పై ఒంగోలు లోనే ఏఆర్ విభాగానికి బదిలీ అయి బాపట్ల జిల్లా నూతనంగా ఏర్పడిన అనంతరం బాపట్ల ఏఆర్ విభాగమునకు కేటాయించబడినారన్నారు. 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి హెడ్ కానిస్టేబుల్ స్థాయిలో పదవీ విరమణ పొందారన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు, ఏఆర్ డి.ఎస్.పి విజయ సారథి, బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, ఇతర పోలీసు అధికారులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌడ కార్పోరేషన్ డైరెక్టర్ కందుల రమణ జన్మదిన వేడుకలు

**చిలకలూరిపేట, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:** రాష్ట్ర, గౌడ కార్పోరేషన్ డైరెక్టర్ కందుల రమణ జన్మదినోత్సవ వేడుకలు శుక్రవారం మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నివాసంలో కందుల రమణ మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహంచారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్‌ను ఎమ్మెల్యే ప్రత్తిపాటి కట్ చేసి రమణకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, తూబాటి శ్రీహరి, తిరుమలశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ

**చిలకలూరిపేట, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:** పట్టణంలోని స్వచ్ఛంద సేవా సంస్థ జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కోటప్పకొండనుండి తిరిగి వచ్చే యాత్రికులకు గురువారం అల్పాహారం అందచేశారు. ఆ అల్పాహార కేంద్రాన్ని సంస్థ డైరెక్టర్ దాసరి చిట్టిబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు దాసరి ధనలక్ష్మీ, గేరా యాకోబు, వడ్లాన చంద్రం, గుంజి వీరాంజనేయులు, జె బుల్లిబాబు బెజ్జంరవి, బాలల సాహితీవేత్త దార్ల బుజ్జిబాబు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



## జ్ఞాన సరస్వతీ దేవాలయానికి రూ.40 లక్షలు విరాళం అంజేత

**నరసరావుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** స్థానిక వినుకొండ బైపాస్ జంక్షన్‌లో వేంచేసియున్న శ్రీ జ్ఞాన సరస్వతీ దేవాలయానికి రూ.40 లక్షల విరాళాలను భక్తులు శుక్రవారం అందజేశారు. వివరాలను దేవాలయం ఛైర్మన్ అన్నపూర్ణయ్య సిద్ధాంతి, కార్య నిర్వాహక కమిటీ సభ్యులు డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రా షాపింగ్ మాల్ రాము, ఆదినారాయణలు వివరాలను తెలియజేశారు. మాజీ కౌన్సిలర్ ఏలూరి సుబ్బారెడ్డి, హనుమంతరావుల ఆధ్వర్యంలో ఆలయ నిర్వహణకు, దూపదీప నైవేద్యం కొరకు రూ.40 లక్షలను ప్రకటించడం జరిగిందన్నారు. దీనిలో రూ.33 లక్షలను శుక్రవారం అడ్వాన్స్‌గా అందించడం పట్ల కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధిని ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా ఉంచి ఆ వడ్డీని దూప దీప నైవేద్యానికి వినియోగిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో లింగారెడ్డి, ఈశ్వరరెడ్డి, పంతంగి శ్రీను, శ్రీశైలకుమార్, అయ్యప్పరాజు, అంజిరెడ్డి, హరి, మణికుమార్ పాల్గొన్నారు.



## సబ్‌జైల్‌ను సందర్శించిన సివిల్ జడ్జి విజయ్‌కుమార్‌రెడ్డి

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** పట్టణంలోని సబ్‌జైల్‌ను శుక్రవారం సివిల్ జడ్జి విజయ్‌కుమార్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జైలులో ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఆహార పదార్థాలను, సరుకుల నాణ్యతను పరిశీలించారు. రిమాండ్‌లో ఉన్న నిందితులతో ఆయన మాట్లాడారు. ఆర్థిక స్తోమత లేనివారికి ఉచిత న్యాయం అందించే సదుపాయాన్ని చట్టం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో న్యాయమూర్తి విజయ్‌కుమార్‌రెడ్డి వెంట ప్యానల్ న్యాయవాది బి.ఎల్.కోటేశ్వరరావు, జైలు సూపరింటెండెంట్ వెంకటరత్నం లు ఉన్నారు.



## నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి కృషిచేస్తా : మద్దిరాల

**పెదకూరపాడు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** పట్టణంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణుల సేవా సంఘం డైరెక్టర్ మద్దిరాల గంగాధరరావును గురువారం నాయీ బ్రాహ్మణులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం నుంచి పథకాలు అందేలా చూస్తానన్నారు. నాయి బ్రాహ్మణులు తమ పిల్లలను చక్కగా చదివించుకొని ప్రయోజకులుగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## నరుకుల్లపాడు సచివాలయంలో ఆర్డీవో భూ సర్వే రికార్డుల పరిశీలన

**పెదకూరపాడు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** మండలంలోని నరుకుల్లపాడు గ్రామ సచివాలయంలో శుక్రవారం ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి భూ సర్వే రికార్డులను పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ భూమి పునర్వ్యవస్థీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా జరుగుతున్న రీ- సర్వేలను మండల రెవిన్యూ అధికారులతో ఆయన సమీక్షించారు. సర్వే పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశిస్తూ, భూమి యజమానులకు స్పష్టమైన సరిహద్దులు, పక్కా రికార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.



